TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 74 ఆదివారం, ఏప్రిల్ 12, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### బంగాల్‌లో మార్పునకు ట్రైలర్ ఇదే- దీదీ అవినీతిపై

## ‘వైట్’ పేపర్ రిలీజ్ చేస్తాం

**బంగాల్ :** అసెంబ్లీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మోదీ, ఈ భారీ జనసంద్రం మే 4న వచ్చే ఫలితాలకు ట్రైలర్ అంటూ వ్యాఖ్యానించారు. బర్ధమాన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ సభలో ప్రజల ఉత్సాహం, నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్న ఆయన, బంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. “వేలాది మంది ఇలా ఒకచోట చేరడం అంటే ఇది సాధారణ విషయం కాదు. ఇది భయంపై విశ్వాసం గెలుస్తుందనే సంకేతం” అని అన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, గత 15 ఏళ్ల పాలనలో భారీ అవినీతి జరిగిందని మోదీ ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే టీఎంసీ మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారాలపై పూర్తి వివరాలతో వైట్ పేపర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అవినీతి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు.



మహిళల ఓటును ఆకర్షించే దిశగా కీలక హామీలు ఇచ్చిన ప్రధాని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. మహిళల భద్రతకు పూర్తి హామీ ఉంటుందని, వారు ఎప్పుడైనా, ఎక్కడైనా భయపడకుండా జీవించే వాతావరణం కల్పిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై కూడా మోదీ ప్రత్యేకంగా స్పందించారు. టీఎంసీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ, ముఖ్యంగా బంగాళదుంప రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.9,000 అందిస్తామని తెలిపారు. అదనంగా పంటలకు కనీస మద్దతు ధర, అగ్రో ఇండస్ట్రీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల అంశంపై కూడా మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. అలాగే వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. “చొరబాటుదారులు తమ సామాను సర్దుకుని వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది” అని వ్యాఖ్యానించారు. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అంశాన్ని ప్రస్తావిస్తూ, మటువా, నమశూద్ర వంటి శరణార్థి వర్గాలకు పౌరసత్వం కల్పనను వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. వారు ఎవరి దయపై కాకుండా రాజ్యాంగ పరిరక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్‌తో జీవన్ రెడ్డి చేతులు కలపడం

## బాధాకరం



**ములుగు, ఏప్రిల్ 11 :** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ (ఘీుప్రవంప్త ఖబఘితీ +శీబం) వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని ఆస్తుల కోసం కొట్టుకుంటునా ్నరని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. ఈరోజు(శనివారం) ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ 100 స్థానాల్లో గెలుస్తుంది.. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు

**ములుగు, ఏప్రిల్ 11 :** మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు.(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.నాపై తప్పుడు ప్రచారం చేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని..



అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

### ఇరాన్-అమెరికా చర్చలు ఆలస్యమవడంపై అసహనం వ్యక్తం చేసిన ట్రంప్



**అమెరికా-ఇరాన్:** కాల్పుల విరమణ ఒప్పందంతో పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే దానిని శాశ్వతంగా ముగించేందుకు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్‌లు చర్చలకు సిద్ధమయ్యాయి. అందుకోసం ఇప్పటికే అమెరికా బృందం పాక్ చేరుకుంది. అయితే తాజాగా ఇరాన్ బృందం పాక్‌కు రావడంతో శాంతి చర్చలు ఎలా జరుగుతాయో అని యావత్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

### పంట కొనుగోలు చేయకుండా

## రైతులను ఇబ్బంది పెడుతోంది

**సిద్దిపేట, ఏప్రిల్ 11 :** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. (శనివారం) సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు



అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ఫైర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి

## కేసీఆర్ ఎన్నికలే

**హైదరాబాద్ :** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసముందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడు.ఏ యువకుడినైనా అడగండి



రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు.

### హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై

## పీకో టెక్నాలజీ ఆసక్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. (శనివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీల ల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయంగా, నానోటెక్నాలజీలోని కొంతమంది పరిశోధకులు పరమాణువులు మరియు పరికరాలను సబ్-నానోమీటర్ ఖచ్చితత్వంతో అమర్చే నిర్మాణాల తయారీని సూచించడానికి పికోటెక్నాలజీని ఉపయోగిస్తారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### పూలే స్ఫూర్తికి భిన్నంగా

## కాంగ్రెస్ పాలన



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపారు. దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు.

# నాగారం డివిజన్ ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్

**ముఖ్య అతిథులుగా హాజరైన ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డి మరియు ట్రాఫిక్ సీఐ శివ శంకర్**








**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఏప్రిల్ 11:** నాగారం డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి మరియు స్థానిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా 'నాగారం డివిజన్ ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎం వై ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ కాలనీల ప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అభివృద్ధికి సహకారం అందిస్తాం:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నాగారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన:కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ శివ శంకర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కాలనీ వాసులు క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా రహదారి భద్రత, పార్కింగ్ నియమ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ముఖ్య అంశాలు డివిజన్ పరిధిలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అసోసియేషన్ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించారు.ప్రజలందరూ సంఘటితంగా ఉండి కాలనీల ప్రగతికి కృషి చేయాలని తీర్మానించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మిత్రమా..

తులం బంగారం...
అక్కాచెల్లెళ్ళను దూరం చేస్తుంది.
గజం స్థలం...
అన్నదమ్ములను విడదీస్తుంది.
మూడంగుళాల నోటు..
ఆరడుగుల మనిషిని ఆడిస్తుంది.
అరంగుళం నాలుక...
అందరి మనసులను గాయపరుస్తుంది.
బంధాలను తెంచుతున్నది.
ఇవి చిన్నవే కదా అని చులకనగా చూస్తే..
మరిచిపోలేని బాధలను మిగులుస్తున్నాయి






# జాతీయ స్థాయి విలువిద్యలో కాంస్య పతక విజేత మేకల విక్రాంత్‌కు మంత్రి సీతక్క సన్మానం

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఘన సత్కారం**





**మన మహతి న్యూస్ భద్రాచలం** ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో మార్చి 26 నుండి 31 వరకు నిర్వహించిన ఎన్‌టీపీసీ చెరుకూరి లెనిన్ – వోల్గా స్మారక చిన్నారుల జాతీయ విలువిద్య పోటీలు (పది సంవత్సరాల లోపు, భారతీయ విధానం విభాగం)లో ప్రతిభ చాటి, తృతీయ స్థానంతో కాంస్య పతకాన్ని సాధించిన లక్ష్మీదేవిపల్లికి చెందిన చిరంజీవి మేకల విక్రాంత్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క నిన్న భద్రాచలం ఐటీడీఏలో విక్రాంత్‌ను అభినందించారు. అతి పిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పతకం సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో విక్రాంత్ అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విక్రాంత్‌కు అవసరమైన ప్రోత్సాహక మరియు సహాయక చర్యలు ప్రభుత్వం తరపున అందిస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే పట్టుదల, కఠోర శ్రమ అవసరమని, విక్రాంత్ మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని దీవించారు.ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుండి ఇలాంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం సంతోషకరమని, క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఐటీడీఏ ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విక్రాంత్ తల్లిదండ్రులు, శిక్షకులు మరియు ఇతర అధికారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ఐ పి ఆర్ జె డి. డి ఎస్ జగన్ మరియు మాజీ ఎంపీ సీతారాం నాయక్ ని కలిసిన ట్రైబల్ జర్నలిస్ట్ లు...





**వరంగల్ జిల్లా ఏప్రిల్ 11 న్యూస్**


వరంగల్ శివారులోని ధరావత్ సుజాత రాంచందర్ నాయక్ కుమారుడు కోడలు ఫంక్షన్ కు ఐఅండ్ పిఆర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ గారు హాజరు కావడం తో .ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లావుడ్య రాజు నాయక్, కోరిక సునీల్ కుమార్ ఆర్ ఐ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ల సమస్యలను పరిష్కరించాలి:దీక్షకు సంఘీభావం తెలిపిన బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరునాయక్



**మన మహతి న్యూస్ పాల్వంచ** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కెటిపిఎస్ ఎదుట దీక్షలు చేస్తున్న ఆర్టీజన్లకు బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ సంఘీభావం తెలిపారు. శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు పలికి మాట్లాడుతూ ఆర్టీజన్లను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్ కార్మికులందరికీ ఒకే విధమైన సర్వీస్ రూల్స్‌ను వర్తింపచేయాలన్నారు. వారి విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, తొమ్మిదేళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వడంతోపాటు జెన్కోలో పనిచేస్తున్న ఆర్టిజన్లందరికీ నివాస సదుపాయం కల్పించాలన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంలో ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలుచేయాలన్నారు. ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేంతవరకు తమ జేఏసీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. సమస్యలను త్వరితగతిన

# మల్లెల కమలమ్మ గారికి నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**ది. 11-04-2026 శనివారం. ఖమ్మం జిల్లా** ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మల్లెల కమలమ్మ గారు అనారోగ్య కారణం గ మృతి చెందిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని కమలమ్మ గారి గృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం గ ఉండాలని, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబం కావటం తో అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుండి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు భద్రా చారీ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కంభంపాడులోఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనముగా మహాత్మ జ్యోతిరావు పూలే 199.వ జయంతి వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.12**

ఏ.కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199,జయంతి వేడుకలు సందర్భంగామహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పుష్పాంజలతో ఘనంగా నివాళులర్పించినారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం నియోజవర్గ నాయకులు గద్దల ఆదాం పాల్గొని మాట్లాడుతూమహాత్మా జ్యోతీ రావ్ పూలే జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంస్కర్త, శ్రామికులు,అణగారిన వర్గాల ప్రజలు,స్త్రీలు విద్య కోసం మరియు దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మహానుభావుడు అని పాల్గొన్న నాయకులందరూ మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు చింతిరాల వెంకటేశ్వరరావు,వనపర్ల డేవిడ్ రాజ్,మలమంటి ఏలియా బాబు,మేకల రామారావు,కొప్పుచౌరి,కొంగల కృష్ణ ,బాలమర్తి



వెంకటరత్నం, కోటవెంకటరత్నం,బుడుపుల మల్లయ్య ,పల్లె పోగు సత్యానందం,కొంగల మైకేల్,బీసీ నాయకులు నరసింహారావు, స్థానిక ఉపాధ్యాయులు ఆదిశేషులు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ డి వీరన్ననాయక్ నియామకం..



టీపిసిసి డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం జనరల్ సెక్రటరీగా డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంకు చెందిన డాక్టర్ డి వీరన్న నాయక్ నియామకం అయ్యారు.రాష్ట్ర డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ యం రాజీవ్ ఈ..నియామకపత్రాన్ని హైదరాబాద్ లో డాక్టర్ వీరన్న కు అందజేసారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవిని అందుకున్న సందర్భంగా.. ప్రభుత్వవిప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ని డాక్టర్ వీరన్న మర్యాదపూర్వకంగా కలిసారు. డాక్టర్ వీరన్న కు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ వీరన్న తోపాటు బంజరాయితండా గ్రామపార్టీ అధ్యక్షులు విజయ్ నాయక్, బంగారుగూడెం గ్రామపార్టీ నాయకులు గోపా ఉన్నారు.

మన మహతి న్యూస్

ఆదివారం,
ఏప్రిల్ 12, 2026

manamahatinews.com

## బాలామృతం,గుడ్లు,పౌస్టిక ఆహారం పంపిణీ చేసిన 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
కొత్తగూడెం మేదరబస్తి అంగన్వాడీ సెంటర్ నెం.3లో నిర్వహించిన కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి ముఖ్య అతిథిగా హాజరై బాలామృతం,గుడ్లు,పౌస్టిక ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడీ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. చిన్నారుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఆర్పీ సత్య లక్ష్మి, అంగన్వాడీ ఆయా షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు శాసనసభ్యుల కార్యాలయము నందు ఘనముగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.12**
తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు వారి కార్యాలయంలో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199.వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి అర్పించారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబా పూలే మరియు ఆయన సహధర్మచారిణి సావిత్రిబాయి పూలే సమాజంలో విద్యా విప్లవానికి పునాది వేసిన మహానుభావులని పేర్కొన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,మహిళల విద్యాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం,సామాజిక న్యాయం, విద్యా హక్కుల కోసం వారి పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.
అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జ్యోతిబా పూలే జీవిత గాథ,వారి ఆలోచనలు, సామాజిక సంస్కరణలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు.
ఈ సందర్భంగా సమాజంలో విద్యా ప్రాధాన్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ,ప్రతి ఒక్కరూ పూలే దంపతుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు,బీసీ నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జై భీమ్ సేవాదళం(భారత్) ఆధ్వర్యంలో ఘనముగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్. 12**
తిరువూరు ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయము నందు జై భీమ్ సేవాదళం(భారత్) ఆధ్వర్యంలో ఘనముగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జై భీమ్ సేవా దళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కే.భ్రమరాంబ (బీసీ బోయ కమ్యూనిటీ) ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితుల అభ్యున్నత కొరకు అంటరానితనము కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషి చేశారని.విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేసిన మహానీయుడు అని.సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి జరుపుకోవడం అందరికీ ఈరోజు శుభదినం సంతోషకరమని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తిరువూరు మండల మహిళా అధ్యక్షురాలు పగిడిపల్లి విజయలక్ష్మి చౌదరి,హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షులు నరేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి సింగపోగు రాంబాబు,హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ సభ్యులు మామిడి బంగారయ్య, ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత, మెహర్ బాబా పాల్గొన్నారు

# ఫెన్షనర్స్ వారికి. కొత్త పిఆర్సి 51% ఫిట్మెంటును వెంటనే చెల్లించాలి

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ పెన్షనర్స్ సంగం ఆధ్వర్యంలో రెండవ శనివారం ఈ నెల 11న మక్తల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 55 మంది సభ్యులు పాల్గొని, తమ సమస్యలను వివరించుగా, వాటిని పరిష్కరిస్తామని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి. భాస్కర్ తెలిపారు. వారు మాట్లాడుతూ పెన్షనర్స్ కు రావలసిన మాకష్టార్జితం, మేం ఉద్యోగంలో ఉన్నప్పుడు మేం దాచుకున్న (పెన్షన్, జిపిఎఫ్, కమ్యూటేషన్, గ్రాటుయిటీ, అర్జిత సెలవు, సరెండర్ లివ్, (గ్రూప్ ఇన్సూరెన్స్ ) సొంత సొమ్మును మొత్తం వెంటనే చెల్లించాలని, ఇది సర్కారు ఇచ్చే సొమ్ము కాదని, దాచుకున్న సొమ్మని, ఉద్యోగ విరమణ చేసిన తర్వాత పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, ఇల్లు కట్టుకోవడానికి, జీవిత ప్రణాళికలను అమలు చేసుకునేందుకే మేం దాచుకున్న సొమ్మని వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న 5 డి ఏ లను వెంటనే నగదు రూపంలోఅందించాలని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 56 మంది పెన్షనర్స్ వారికి రావలసిన బెనిఫిట్స్ అందక,



మరణించారని ఆవేదన వ్యక్తపరుస్తూ, వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి, కొత్త పిఆర్సి, 51 శాతం పిట్మెంటును వెంటనే చెల్లించాలని,ఉచిత ఆరోగ్య సేవలను విధి విధానాలతో మే 1 నుండి అమలు చేయాలని, పెన్షనర్లను ఇబ్బంది పెట్టడం మాను కోవాలని, వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెన్షనర్స్ అందరూ ఈనెల చివరి వరకు తమ లైఫ్ సర్టిఫికెట్స్ మక్తల్ ఎస్సి టి ఓలో అందించాలని వారు తెలిపారు. పెన్షనర్స్ అందరికీ వారి లైఫ్ పర్సనల్ డీటెయిల్స్ బుక్ లెట్ కాపిని అధ్యక్ష కార్యదర్శులు అందించారు. పెన్షనర్స్, ఐటీ ఫార్మ్స్ సబ్మిట్ చేయాలని వారు తెలిపారు . . ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్, , కిష్టయ్య గౌడ్, విద్యావతి ,సుజాత, రామ్ చందర్, కే. సురేందర్, నారాయణరెడ్డి ,రాములు, ఖాదర్ పాషా, ఆశన్న, మల్లికార్జున్, దేవేంద్రప్ప, , లక్ష్మి కాంత్ రెడ్డి, జి.సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, నాగ లింగయ్య, బసన్న, తులసప్ప, జే .బసవరాజ్, ,55 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు


**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణ పేట జిల్లా**
**అంబేద్కర్ యువజన సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన నివాళి**
**నర్వ ఏప్రిల్ 11:** నర్వ మండల పరిధిలోని రాయికోడ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అద్యక్షులు మల్లన్ కోటి శంకర్ ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్,
ఉప సర్పంచ్,ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి గ్రామంలోని పూలే చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే,సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలేసమాజంలో సమానత్వం,విద్యా విస్తరణ,మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మ్యాతరి గోపాల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుల్లరి రవి కుమార్,గ్రామ పెద్దలు ఖాజా మైనోద్దీన్,ఆంజనేయులు గౌడ్,యం సత్యా రెడ్డి,అబ్దుల్ జబ్బార్,యం నారాయణ



రెడ్డి,తాయప్ప గౌడ్,పి ఆనంద్,బి రవి కుమార్,
నౌసు వెంకటయ్య,టెన్ట్ హౌస్ ఖాజా మైనోద్దీన్,నర్వ శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు నౌసు నర్సింహులు,మ్యాతరి చెన్నప్ప,రామాంజనేయులు గౌడ్,యువకులు గడ్డమీది భీమేష్,కే రాములు గౌడ్,గొల్ల కురుమూర్తి,గిరపుగారి నరసింహా,పి భీమెష్,పురుషోత్తం మేస్త్రి,యం ఆనంద్ మేస్త్రి,జీన్రాల చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం... పట్టించుకోని అధికారులు

**మన మహతి న్యూస్ సుజాత నగర్**



సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ గోపా తండాలో కిరాణా షాప్ సమీపంలో ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలోనే ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశముంది.
ట్రాన్స్ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు సర్పంచ్, విద్యుత్ శాఖ అధికారులకు వినతి చేసినప్పటికీ స్పందన లేదు. ప్లేస్ చూపించాలని లేదా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సర్పంచ్ కూడా బాధ్యత తప్పించుకుంటూ వ్యవహరించడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే మార్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## సునీత ఆశయాలు కొనసాగిద్దాం ప్రభుత్వ బడులు కాపాడుకుందాం

**సునీత సంస్మరణ సభలో**
**రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి**
**షేర్ కృష్ణారెడ్డి**
**జిల్లా అధ్యక్షులు నరసింహా**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
నియోజకవర్గం.రూ.1,70,666 విరాళాల అందించి మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు ఏప్రిల్ 11 మరికల్.. అప్పంపల్లి ఒకవైపు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూనే మరోవైపు నిరంతరం పాఠశాల బాగు గురించే తపించే ఆదర్శ ఉపాధ్యాయురాలు సునీత ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అని తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా, రవీందర్ అన్నారు. ధన్వాడ మండలం మణిపూర్ తండాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన సునీత సంస్మరణ సభ మరికల్ మండలం అప్పంపల్లి లో జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే అత్యుత్తమ సేవలు అందించిన ఆమె కృషిని కొనియాడారు. సునీత కుటుంబానికి ఉపాధ్యాయుల ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన 1,70,666 రూపాయల చెక్కును వారి పిల్లల పేరిట డిపాజిట్ చేయడం కోసం అందించి



మానవత్వం చాటుకున్నారు.కార్యక్రమంలో ధన్వాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్,రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్,జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా నాయకులు రమేష్,తిరుపతయ్య, గోవిందు,చిన్న రాయుడు,విశ్వనాథ్ గౌడ్,ధన్వాడ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ బాబు, రవి వర్మ, మహిళా విభాగం నాయకుల భీమేశ్వరి, విజయలక్ష్మి,వినోదిని,సౌభాగ్య లక్ష్మి, సుజాత, మరికల్ అధ్యక్షులు సురేష్ కుమార్ ఆర్ఎస్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా.







**సంగారెడ్డి,ఏప్రిల్ 11,మన మహతి న్యూస్ :** మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సంగారెడ్డిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న పూలే విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం, కొత్త బస్టాండ్ సమీపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, "సంతానం, సంపాదన కంటే సమాజమే ముఖ్యమని నమ్మి జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే" అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్యాయాలు, వివక్షలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన కృషి వల్లే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహిళా విద్యకు పూలే చేసిన సేవలను సమాజం ఎప్పటికీ మరవదన్నారు. విధవ పునర్వివాహాలను ప్రోత్సహిస్తూ, అనేక సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన పోరాడారని తెలిపారు. తన భార్యకు స్వయంగా విద్యాబోధన చేసి, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించడం ద్వారా ఆయన ఆదర్శంగా నిలిచారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డీఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేపీవీ ఆధ్వర్యంలో విజయవంతమైన జ్యోతిబాపూలే భూమి పూజ కార్యక్రమం అలాగే అసెంబ్లీ స్థాయి సన్మాన కార్యక్రమం



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గశీ.మాగనూరు మండలం కోల్పూర్ గ్రామం పరిధిలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంజేపీవీసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కోల్పూర్ గ్రామపంచాయతీ నుండి పూలే చౌవరస్త వరకు ర్యాలీ తీస్తూ జ్యోతిబాపూలే ఫోటో పట్టుకొని పూలే చౌరస్తా వరకు వెళ్లి పూలే చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం కోసమై భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నదాన కార్యక్రమం అనంతరం తదనంతరం

కోల్పూర్ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో కృష్ణ మాగనూరు మక్తల్ ఊట్కూరు మండలాలలో ఏప్రిల్ ఒకటో తారీకు మహనీయుల చరిత్రలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది వ్యాసరచన భాగంగా అనేక మంది విజేతలకు బహుమానాలు అసెంబ్లీ స్థాయి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో కోల్పూర్ గ్రామం మొదటి బహుమతి కృష్ణా మాగనూరు మక్తల్ ఊట్కూరు మండలాల మొదటి రెండవ మూడవ నాలుగవ బహుమతులు మక్తల్ అసెంబ్లీ స్థాయి ఏర్పాటు చేయడం ఈ బహుమతులు కోల్పూర్ గ్రామం కావలి సంధ్య

నాలుగు మండలాలలో మొదటి బహుమతులు బి స్పందన భాను శ్రీ జి ఆశ వి శివాని అలాగే నాలుగు మండలాలలో రెండవ బహుమతులు శ్రేష్ట వి లక్ష్మి వెంకటేష్ టైమింగ్ అలాగే నాలుగు మండలాలలో తృతీయ బహుమతులు నవిత శిరీష కే పల్లవి అనుష అలాగే నాలుగు మండలాలలో చతుర్త బహుమతి బి అమృత కే భాగ్య కే లక్ష్మి ఎన్ సంగీత అలాగే మక్తల్ అసెంబ్లీ స్థాయి బహుమతులు మొదటి బహుమతి చంటి శ్రావణి పెద్దపుర్ల గ్రామం ఉట్కూరు మండలం రెండవ బహుమతి జి మాధురి గుడి గ్రామం కృష్ణ మండలం రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం జె పి సి వ్యవస్థాపక అధ్యక్షులు కే వి నరసింహా గ్రామ సర్పంచ్ ముద్దు రాములు ఎల్ రాములు దేవర నరసింహా చిట్యాల అశోక్ ఆజమ్మ హైమావతి నహిర మద్దిలేటి వెంకటపతి రాజు కృష్ణ మండల ఎం జె పివిసి అధ్యక్షులు ఎస్ అశోక్ శంకర్ హాజీ బాబా స్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప శేఖర్ విద్యార్థిని విద్యార్థినిలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి సేవలందించిన కుటుంబానికి ఘన సత్కారం

**ఉమ్మడి కడప జిల్లా** రాజంపేట నియోజకవర్గం భువనగిరి పల్లెలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేసిన మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య స్మారకంగా, ఆయన కుమారుడు వీర పవన్ కుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు అందజేశారు.1994లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన బ్రహ్మయ్య, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆలయానికి తీసుకువచ్చి, ఆలయ అభివృద్ధికి కీలక పాత్ర పోషించినట్లు సభ్యులు గుర్తుచేశారు.అలాగే ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలలో స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాలు సమర్పించే ఆనవాయితీ తమ కుటుంబం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం బ్రహ్మయ్య లేని లోటును గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులను ఆహ్వానించి గౌరవించడం తమ కర్తవ్యంగా భావిస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.ఎస్. నరసింహ, ఎం.ఎల్. నరసయ్య, సుబ్బ నరసయ్య, హరిప్రసాద్, వెంకటరమణ, నామా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కీసరలో డేకాయిటీ గ్యాంగ్ అరెస్ట్

**6 మంది నిందితులు అదుపులో -- బంగారం, వాహనాలు, మొబైళ్లు స్వాధీనం**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఏప్రిల్ 11 ప్రతినిధి:**
మేడ్చల్--మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో డిసిపి సీహెచ్ శ్రీధర్ మీడియా సమావేశం నిర్వహించి కీలక వివరాలను వెల్లడించారు.నాలుగు రోజుల క్రితం బాధితుడిపై దాడి చేసి 15 గ్రాముల బంగారం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, ఒక స్కూటీ, ఆరు మొబైల్ ఫోన్లు దోచుకున్న ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వేగంగా స్పందించిన పోలీసులు నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పట్టుబడిన నిందితులను రిమాండ్‌కు తరలించారు.
పోలీసుల వివరాల ప్రకారం, ఈ గ్యాంగ్ సభ్యులు గతంలో అబ్దుల్లాపూర్‌మెట్, ఘట్‌కేసర్, కీసర ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడ్డారు.




అరెస్టైన నిందితులు:
1. కుసుమ కార్తీక్
2. రామ్ రాజా
3. బబ్లు సింగ్
4. కందుల సాయి తేజ
5. గండ్ల శ్రావణ్
6. మాచర్ల పవన్ కళ్యాణ్

పరారీలో ఉన్న నిందితుడు:
చెన్నకేశవుల పవన్ కళ్యాణ్



డిసిపి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ గ్యాంగ్ సోషల్ మీడియా ప్రైవేట్ యాప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని, వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడుతున్నారు. బాధితులను బెదిరిస్తూ ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మేయిల్ చేయడం ద్వారా వారి వద్ద ఉన్న డబ్బు, ఆభరణాలను దోచుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా యువత సోషల్ మీడియా, ప్రైవేట్ యాప్‌ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని డిసిపి సీహెచ్ శ్రీధర్ సూచించారు.

## ఉదయ్ కుమార్ వంశిక అనుష నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ బంజారా వెల్ఫేర్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్, డి ఎస్ జగన్ నాయక్





**వరంగల్ జిల్లా 11 మహతి న్యూస్ ప్రతినిధి:-**
వరంగల్ జిల్లా ఉప్పర్ పల్లి క్రాస్ కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ కట్ర్యాల లో ధరావత్ సుజాత రాంచందర్ నాయక్ కుమారుడు ఉదయ్ కుమార్ జాటోత్ భద్రమ్మ హమ్యా నాయక్ పుత్రిక తో వివాహ మహోత్సవం కు ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, డి ఎస్ జగన్ నాయక్, మాజీ జెడ్పిటిసి గుగులోత్ వీరమ్మ గోపి సింగ్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, సీనియర్ జర్నలిస్టు భూక్య శ్రవణ్ కుమార్, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ పోరిక సునీల్ కుమార్, జై సింగ్ రాథోడ్, రాధా రాజు నాయక్, వీరు నాయక్, రతన్ సింగ్, తిరుపతి, యాకూబ్ నాయక్, వాలు నాయక్, రవినాథ్, బంధుమిత్రులు ముఖ్య నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు మొదలైన వారు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది...

## ఐ డ పి ఆర్ జె డి. డి ఎస్ జగన్ మరియు మాజీ ఎంపీ సీతారాం నాయక్ ని కలిసిన ట్రైబల్ జర్నలిస్ట్ లు...





**వరంగల్ జిల్లా ఏప్రిల్ 11 మహతి న్యూస్ ప్రతినిధి:-**
వరంగల్ శివారులోని ధరావత్ సుజాత రాంచందర్ నాయక్ కుమారుడు కోడలు ఫంక్షన్ కు ఐడ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ గారు హాజరు కావడం తో .ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లావుద్య రాజు నాయక్, కోరిక సునీల్ కుమార్ ఆర్ ఐ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా రాంచందర్ నాయక్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ జిల్లా 10 మహతి న్యూస్ ప్రతినిధి:-**
హాలియా పట్టణం, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లిరాష్ట్ర ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ జన్మదినం సందర్భంగా.. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ శ్రేణులు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవి నాయక్,మాజీ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురబి రాంబాబు, ఆవుల సైదులు,మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు,ఉప సర్పంచ్ జానపాటి యల్లయ్య, దారం మల్లేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన రాష్ట్ర తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు నక్క అన్వేష్ కుమార్



**మన మహతి న్యూస్ కరీంనగర్**
సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు.
సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు నక్క అన్వేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూలే గారి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమాన హక్కుల సాధనలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

## గణితశాస్త్రంలో అష్ఫర్ అహ్మద్ కు పీహెచ్.డీ.



**సంగారెడ్డి, ఏప్రిల్ 11,మన మహతి న్యూస్ :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అష్ఫర్ అహ్మద్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల ఆప్టిమైజేషన్ అంశాలపై ఒక అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూ, త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి ఒక అధునాతన నమూనాను అందిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం, నిల్వ, రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన రెండు గిడ్డంగుల వ్యవస్థపై దృష్టి పెడుతుందన్నారు. హరిత సాంకేతికతలను అవలంబించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపై ఇది గట్టిగా ప్రయత్నించినట్టు పేర్కొన్నారు. ధరపై ఆధారపడిన డిమాండ్, పాక్షిక బ్యాక్ లాగింగ్, కాలంతో పాటు మారే నిల్వ ఖర్చులు వంటి కీలకమైన ఆచరణాత్మక అంశాలను పొందుపరుస్తూ, ఈ పరిశోధన ఆధునిక సరఫరా గొలుసు నిర్వహణ కోసం ఒక సమగ్రమైన, వాస్తవికమైన ఫ్రేమ్ వర్కును అందిస్తుందని వివరించారు. సుస్థిరత–ఆధారిత వ్యూహాలను కార్యాచరణ సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా, లాభదాయకతను పర్యావరణ బాధ్యతతో సమతుల్యం చేయాలనుకునే వ్యాపారాలకు ఈ నమూనా విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అష్ఫర్ అహ్మద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల , అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**- తిరుమలాయపాలెంలో రూ. 1.35 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన**



**తిరుమలాయపాలెం :** ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ , కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. గత పదేళ్లుగా అటకెక్కిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పునరుద్ధరించి, మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని గుర్తుచేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని

## కొత్తగూడెం 52వ డివిజన్‌లో వ్యాక్సినేషన్, అక్షరాభ్యాసం కార్యక్రమం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెం 52వ డివిజన్‌లో పిల్లలకు వ్యాక్సినేషన్ మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కార్పొరేటర్ కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అంగన్వాడిలోనే తీసుకోవడంతో పాటు ఇంటికి తీసుకెళ్లి వినియోగించాలని తెలిపారు. సమతుల్య ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శశికళ, కుమారి, ఏఎన్ఎం శారద,వర్కర్ కవిత పాల్గొన్నారు.

## ఖమ్మంలో పూలే 199వ జయంతి ఘనంగా -- పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

**ఖమ్మం జిల్లా బ్యూరో మహతి న్యూస్ ఏప్రిల్ 11**



సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. పూలే--అంబేద్కర్ యువజనసంఘం.టి ఎస్ ఎస్ ఏ ఏ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ, పూలే చూపిన మార్గం సామాజిక న్యాయం కోసం పోరాటానికి పునాది అని అన్నారు. విద్య, సమానత్వం, దళిత--బహుజన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్యాయాలను ఎదుర్కొంటూ పూలే ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, పేదలు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూలే ఆశయాలను విస్మరిస్తే సామాజిక అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరద సాయి కుమార్, రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, మహిళా నాయకురాలు దామాల జయ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఘనంగా కిషన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం

**డుంబ్రిగూడ (ఏప్రిల్ 11)** మండలంలోని లైగండ పంచాయతీ పనసపుట్ గ్రామంలో శనివారం కిషన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాంగి గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు వంతల ఆనందరావును పూల బొకేతో సన్మానించారు. గంగాధర్ మాట్లాడుతూ.. గిరిజన రైతులు పండించిన అల్లం, పసుపు, పిప్పళ్ళు, చింతపండు, ధాన్యం, కాఫీ, మిరియాలు వంటి పంటలకు తక్షణమే గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, రైతులు పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చట్టారి సాయిబాబా, రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, పిసిసి డెలిగేట్ పాచిపెంట చిన్నస్వామి, నాయకులు కిల్లో రాజబాబు, భాను సిహెచ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సోదరులు ప్రత్తి పంట సాగు చేయుటకు జూన్ , జులై మాసాలు అనుకూలం.

**ఏప్రిల్ 11 కడప**



ముద్దనూరు మండలంలోని రైతు సోదరులకు తెలియ చేయడం ఏమనగా వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వలన రైతు సోదరులు ప్రత్తి పంట సాగు చేయరాదు అని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఎందుకంటే వేసవిలో సాగు చేసిన ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఎక్కువగా ఆశించే ప్రమాదం ఉంది అని తెలిపారు. ప్రత్తి పంటలో ముఖ్యంగా గులాబీ రంగు పురుగు ఆశించడం వలన తీవ్రంగా దిగుబడులపైన ప్రభావం చూపుతుంది అన్నారు. (పింక్ బోల్‌వార్మ్ ) అంటే తెలుగులో గులాబీ రంగు పురుగు లేదా గులాబీ రంగు కాటన్ బోల్‌వర్మ్ అని అర్థం. ఈ పురుగునే రైతు వాడుక భాషలో రేగ్గాయ పురుగు అని కూడా పిలుస్తారు అని అన్నారు. ఇది పత్తి పంటకు అత్యంత హాని కలిగించి కాయలను తొలిచి లోపలి గింజలను తినే ఒక రకమైన పురుగు. దీని శాస్త్రీయ నామం ( పెక్టినోఫోరా గాసిపియెల్లా ) ముఖ్యమైన వివరాలు: నష్ట పరిచే విధానం: ఈ పురుగు లార్వా (గుడ్డు నుండి వచ్చిన దశ) పత్తి కాయల లోపలికి ప్రవేశించి, పత్తి నార మరియు గింజలను పూర్తిగా తినేస్తుంది, దీనివల్ల దిగుబడి మరియు నాణ్యత తీవ్రంగా తగ్గుతుంది. గుర్తింపు: గులాబీ రంగు పరుగు లార్వా తెల్లటి శరీరంతో, వెడల్పాటి గులాబీ రంగు పట్టీలతో, నల్లటి తలతో ఉంటుంది. ప్రభావం: ఇది ప్రధానంగా ప్రత్తి పంటలో, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల్లో పత్తి పంటలో విజృంభిస్తుంది. ఈ పురుగు కారణంగా పత్తి కాయలు సరిగ్గా విచ్చుకోవు, దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది, మరియు దూది నాణ్యత దెబ్బతింటుంది. నివారణ చర్యలు పత్తి పంట కోత తర్వాత మిగిలిన కాడలను తొలగించడం, పంట మార్పిడి చేయడం మరియు అవసరమైతే సమగ్ర సస్యరక్షణ చర్యలు ,లోతు దుక్కులు చేపట్టడం ద్వారా దీనిని నియంత్రించ

## రాజకీయ ఉనికి కోసం దిగజారుడు మాటలు తగవు -- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం. ఏప్రిల్ 11**



వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి పాతపట్నం వైఎస్ఆర్సీపీ క్యాంపు కార్యాలయంలోమాట్లాడుతూవైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు జుగుప్సాకరమైన మాటలు రాజకీయ ఉనికి కోసం చనిపోయిన వారిపై ఈ విదంగా మాట్లాడడం అచ్చెన్నాయుడు దిగజారుడు తనానికి పరాకాష్ట అని ఆమె అన్నారు. అచ్చెన్నాయుడు సంస్కారహీనంగా మాట్లాడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. తనకు పదవులు రాకుండా అడ్డుకుంటున్నారని తన అన్న ఎర్రన్నాయుడు చస్తే గాని నాకు పదవి రాదని నీవు నీ సహచరుల వద్ద ఎర్రన్నాయుడు ఎన్నిసార్లు దుర్భాషలాడాట అందరికీ తెలుసు అని రెడ్డి శాంతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 5 మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్లు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా ను జోన్ -1 లోనే ఉంచాలి

**- జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటిబాబు డిమాండ్..**



**అనంతగిరి ఏప్రిల్ 11:** జోన్ల విభజనతో నిరుద్యోగులకు తీరని అన్యాయం విశాఖ ఉద్యోగులకు దూరం అవుతున్న మన్యం యువత

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 2025 అలాగే మల్టీ జోన్ వ్యవస్థ అల్లూరి సీతారామరాజు గిరిజన యువత పాలిట శాపంగా మారిందని జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్రక నేపథ్యం భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా అల్లూరి జిల్లాలో జోన్-ఇ నుండి వేరుచేసి జోన్-ఇఇలో చేర్చడం వల్ల గిరిజన విద్యార్థులు నష్టపోతున్నారని సంఘం నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలో పరిశ్రమికంగా అభివృద్ధి చెందిన విశాఖ నగరం యువతకు ప్రధాన ఉపాధి కేంద్రం అని ఇప్పుడు జోన్ మార్చడం వలన ఆయా రంగంలోని ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగాలుకు గిరిజనులు అనర్హులుగా మారుతున్నారని చంటిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ పోర్టు. స్టీల్ ప్లాంట్. ఫార్మా. మెడికల్ వంటి రంగంలో ఉన్న విస్తృత ఉద్యోగ అవకాశాలను గిరిజన యువత అందిపుచ్చుకోకుండా ప్రస్తుత జోనల్ వ్యవస్థ అడ్డు గోడగా నిలిచిందని ధ్వజ మెత్తారు. ఉద్యోగాలు ఉన్నచోట గిరిజనులకు అర్హత లేదు. గిరిజనులు ఉన్నచోట ఉపాధి అవకాశాలు లేవు. ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగుల పరిస్థితి తయారయింది అని వారు విమర్శించారు. దశాబ్దాలుగా పాడేరు అరకు వంటి ప్రాంతాలు విశాఖపట్నం జిల్లా తోనే పరిపాలన ఆర్థిక సామాజిక అనుబంధాన్ని కలిగి ఉన్నాయని చంటిబాబు గుర్తు చేశారు. విద్య, వైద్య ,వ్యాపారం, వంటి ప్రతి అవసరానికి గిరిజనులు విశాఖపట్నం మీద ఆధారపడుతున్నారు తరుణంలో ఈ సహజ అనుసందనాన్ని విడదీయడం వల్ల గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికే విద్య పరంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న గిరిజన వర్గాల్లో ఈ కొత్త జోనల్ విధానం సామాజిక అసమన తలను మరింత పెంచుతుందని ఆరు అభిప్రాయపడ్డారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో జోన్-ఇఇ నుండి జోన్-ఇ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని పబ్లిక్ సెక్టర్ సంస్థల్లో గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించడంతో పాటు ఏజెన్సీ ప్రాంత యువతకు ప్రత్యేక స్థానిక హక్కులు కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మల్టీ జోన్ వ్యవస్థ వల్ల గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై ప్రత్యేక సమీక్ష కమిటీని ఏర్పాటు చేసి గిరిజన యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదని త్రిచనుల ఆత్మ గౌరవం హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశమని చంటిబాబు డిమాండ్ చేశారు .

## 14 నుండి ముత్యాలమ్మ తీర్థ మహోత్సవాలు: ట్రాఫిక్, భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా సీఐ వినోద్ బాబు



**అల్లూరి జిల్లా ఏప్రిల్ 11 :** మన్యం వాసుల ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్న ఈ జాతర నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శనివారం స్థానిక సీఐ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో ఎస్ఐలు జి. వీరబాబు, ఎం. వెంకటరమణలు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, జాతర పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమైన పోలీసు అధికారులు.. జాతర నిర్వహణపై చర్చించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాల కేటాయింపు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాలు, క్యూలైన్ల ఏర్పాటు తదితర కీలక అంశాలపై కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ వినోద్ బాబు మాట్లాడుతూ.. నాలుగు రోజుల పాటు సాగే ఈ వేడుకలకు ఏజెన్సీ నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రాంగణంలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు, భక్తుల పూర్తి సహకారంతో ఈ తీర్థ మహోత్సవాలను అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com